RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 25.04.2024

సంపుటి : 1 | సంచిక : 298 | పేజీలు : 4 | వెల : 5/-



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న డాక్టర్ బండి సాయన్న తదితరులు

# “భూమిని కాపాడుకుందాం - ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం”

- ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా స్పందన కల్చరలల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ఆద్వర్యంలో అవగాహన సదుస్సు
- పెద్ద గోపులారం మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల విద్యార్థులతో ర్యాలి
- సాంస్కృతిక మరియూ వ్యాసరచన పోటీ న్విహణ, బహుమతుల ప్రధానం
- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలి
- స్కోప్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న

“మానవ మనుగడ బాగుండాలంటే పర్యావరణం బాగుండాలి. పర్యావరణం బాగుండాలంటే కాలుష్య రహిత సమాజం ఏర్పడాలి. కాలుష్య రహిత సమాజం ఏర్పడాలంటే ఎక్కడో వేతకాల్సిన పనిలేదు. అది మని చేతిలోనే ఉంది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించినప్పుడే కాలుష్య రహిత సమాజం దిశగా అడుగులు వేస్తామని స్కోప్ అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న పేర్కొన్నారు.”



ప్రభాత సూర్యుడు - ప్రత్యేక ప్రతినిధి

స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్ ) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంపెద్ద గోపులారం గ్రామంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా అవాగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుడమి రక్షణకై పలు అంశాలను విద్యార్థులకు వివరించారు.

1. ప్లాస్టిక్ వస్తువులు ఒకసారి వాడి భూమిమీద పారవేయడం, ఆ వస్తువులు కరిగిపోవడానికి 1000 సంవత్సరాల టైం పడుతుంది తద్వారా భూమి మీద మరియు లోపల అనేకంగా దాగి ఉన్న సహజ వనరులు పూర్తిగా కలుషితమై అనేక రకములైన వ్యాధులు సంబవించడానికి మూల కారణం అవుతున్నాయి. ఇందులో భాగంగా భూమిలో నీరు ఇంకకుండా ఈ యొక్క ప్లాస్టిక్ పదార్థాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఈ భూమి మీద ప్లాస్టిక్ వస్తువులు పడవేసినప్పుడు చెరువులు, కుంటల, నదులు మరియు సముద్రాలు కలుషితము కావడం చేత ఈ నది జలలపై ఆధారపడి జీవించే అనేక జీవులు, సూక్ష్మ జీవులు మరణించడం జరుగుతుంది.



2. ఈ యొక్క కలుషితమైన వస్తువులు వాడడం మూలంగా క్యాన్సర్ రోగం అతి భయంకరంగా ప్రబలుతుంది. ఇది సమస్త మానవ మనగడకే ప్రమాదకరంగా తయారయింది.

3. మెదడులోని టిష్యూలు చిన్నవి కావడం చేత అవి మరికొంత కాలానికి పూర్తిగా నశించి మెదడుకు సంబంధించిన అనేక జబ్బులు రావడానికి అవకాశం ఉంది.

4. భూసారము తగ్గడం మూలంగా పంటలు దిగుబడి తగ్గి ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉంది.

5. వర్షాకాలంలో ఈ యొక్క ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు మురికి కాల్వలను మూసి వేయడం మూలంగా రోడ్ల వెంబడి మురికి నీరు ప్రవహించడం ములంగా అనేక వ్యాధులు సంబవించి అనేక మానవుల ఆర్థిక మరియు ఆరోగ్య స్థాయిలను దిగజార్చుతున్నాయి.

6. ప్లాస్టిక్ వస్తువులను అధికంగా వాడడం మూలంగా పుట్టుకలో లోపాలు మరియు రోగ నిరోధక శక్తి తగ్గి అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయి.

7. ప్లాస్టిక్ భూమిలో కరగ టానికి వందల వేల సంవత్సరాలు పొట్టడం మూలంగా దీర్ఘకాలిక పర్యావరణానికి నష్టం కలగజేస్తుంది. తద్వారా చిన్న జీవి నుంచి తిమింగలాల ఆహార గొలుసులను ప్రభావితం చేస్తుంది.



పైన ఉదహరించిన అంశాలే కాకుండా సమస్త భుజంతులకును మరియు మానవాళికి సంబంధించిన ప్రగతికి ఈ ప్లాస్టిక్ భూతం అడ్డుపడుతుంది. కాబట్టి ప్రతి మానవుడు ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి భవిష్యత్తు మనుగడకు దోహదపడాలని డాక్టర్ బండి సాయన్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరినాధ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ మన భూమిని కలుషితం చేసే దాంట్లో మొదటి భాగం కాబట్టి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటు పడాలని అన్నారు. మన గ్రామాలలో ప్లాస్టిక్ ను ఎంకరేజ్ చేసే వాళ్ళు రాక్షసులు ప్లాస్టిక్ నిరోధించేవాళ్లు దేవతలు అని చక్కటి స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. స్కోప్ చైర్మన్ డాక్టర్ సాయన్న మాట్లాడుతూ.. మనం గ్రామాలలో ముఖ్యంగా ప్లాస్టిక్ అన్నది నిత్యంగా ఒక వస్తువుగా వాడుతున్నారు. అలాంటి ప్లాస్టిక్ వల్ల భూమి అన్నది కలుషితం అవుతున్నది. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్కు నిరోధించి మన భూమిని కాపాడాలి అని చెప్పడం తెలిపారు. పిల్లలు ముఖ్యంగా వారి యొక్క భవిష్యత్ తరాలకు భూమిని కాపాడాలంటే మనందరం ప్లాస్టిక్ నిషేధించాలి అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో పిల్లలు చురుకుగా పాల్గొని జిల్లా వ్యాప్తంగా 463 మంది ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారిలో ప్రథమ బహుమతి ఏ దివ్య టి ఎస్ మోడల్ హై స్కూల్ బొల్లారం, రెండవ బహుమతి జే నందకిషోర్



నందకిషోర్, కిషోర్ చందన స్ఫూర్తి చరణ్ సాయి సూచన అండ్ స్ఫూర్తి వీరికి బహుమతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ, పెద్ద గోపులారం ప్రధానోపాధ్యాయులు భాస్కర్, డిసిపియు రత్నం ,సఖి సెంటర్ కల్పన, శ్రీధర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య, స్కోప్ స్వచ్ఛంద సంస్థ స్టాఫ్ మానయ్య, దశరథ, ఎల్లయ్య, సవిత, రామ గౌడ్, సావిత్రి, టీచర్స్ , గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, మాదా సైదులు మరియు ఎంపీటీసీ పాండు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు పుర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని పెద్ద గోపులారం గ్రామంలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదిస్తామని ప్రతిజ్ఞ చేశారు.






ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న స్కోప్ ప్రతినిధులు